ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 21 ఏప్రిల్, 2025 | పేజీలు : 06





'హైదరాబాద్ టూ సాగర్' యాత్ర విజయవంతం


## ధరణిలో పరిష్కారం లేని భూ సమస్యలకు భూభారతి చట్టం

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ/ తిప్పర్తి:** ధరణిలో పరిష్కారం లేని భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం 2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్లగొండ మండలం, దోమలపల్లి రైతు వేదికలో,తిప్పర్తి మండల కేంద్రం లోని రైతు వేదిక లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం కాక మహిళ రైతులు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు .అలాగే సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. భూ భారతి చట్టం ద్వారా 90 రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ చట్టం లోని వికేంద్రీకరణ పరిపాలన వల్ల రైతులకు వారి భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎంతో వెసులు బాటు కలిగిందని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రభుత్వం అవగాహన కల్పించడం జరుగుతున్నదని, రైతులందరూ కొత్త చట్టం పట్ల అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ రెడ్డి, నల్లగొండ తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి,తిప్పర్తి తహసిల్దార్ పరశురాం పాశం సంపత్ రెడ్డి, ప్రత్యేక అధికారి ఛాయా దేవి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు కళ్యా ణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

## జెఇఇ మెయిన్స్‌లో ప్రగతి కళాశాల ఉత్తమ ఫలితాలు






**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ఐఐటి జేఈఈ (అడ్వాన్స్) 262025 ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు.వివిధ క్యాటగిరిలలో ఉతమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బి. శ్రీనిధి రాథోడ్ 79, జె. అభినవ్ 155,వినితిన్2808, కె సమీరా 4738,ఆర్ సంధీఫ్4854, కె.స్టాలిన్ 13358,టీ. కార్తీక్ 13822, బి. భవాని 14118, డి. సునీల్ నాయక్ 19990 ఉత్తమ ఫలితాలు సాధించి నల్లగొండ జిల్లాలో ప్రగతి జూనియర్ కళాశాలోని బెస్ట్ కళాశాలగా నిరూపించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. కళాశాలకు చెందిన 95 మంది విద్యార్థులు ఐఐటి జేఈఈ (అడ్వాన్స్) పరీక్షకు అర్హత కూడా సాధించారని ఇంటర్లో అత్యధిక మార్కులతో పాటు ఐఐటిజేఈఈ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి ఉత్తమ ప్రతిభకనబరిచిన కళాశాల విద్యార్థులను అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులను, అధ్యాపకులకు చైర్మన్ చందాకృష్ణ మూర్తి, డైరెక్టర్లు ఎ.నరేందర్ బాబు, ఎన్. శశిధర్ రావు,చందా శ్రీనివాస్, పైళ్ళ రమేషరెడ్డి లు అభినందనలు తెలిపారు.పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం, అధ్యాపకుల కృషివలన ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపి వారిని అభినందించారు.

## జెఇఇ మెయిన్స్‌'గౌతమి' సంచలన ఫలితాలు






**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** జెఈఈ మేయిన్ 2025 శనివారం ప్రకటించిన ఫలితాలలో నల్లగొండ గౌతమి విద్యసంస్థలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగిరీల్లో అత్యుతమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకి వన్నె తెచ్చారని విద్య సంస్థల యాజమాన్యం తెలిపారు. జి.నితిన్ రెడ్డి 370,ఎం.శివాజీ 2396, ఐ రికిత్ 5582,జి.తేజస్విని 6174,ఆర్ శ్రీకర్6916, శశివంత్ 8468, పి. రాజశేఖర్ 9241, ఎం. సిహాద్రి 10497, ఎం.శ్రీను 10700,పూజిత,11444,కె జయ చంద్ర 12233, ఎస్ భవన 13706, జె.చంద్రకోటి14923,ఎం సాత్విరెడ్డి 15558,శశిధర్15688, కె.ప్రణయ్17535,ఆర్ శివతేజ 18385, ఎం. అక్షయ్ వర్షిత్ 18797, ఆర్. అభినవ్ రాథోడ్ 19137 వంటి అత్యుత్తమ ర్యాం కులు సాదించి నెంబర్ వన్‌గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తోడ్పడిన అధ్యాపకులకు గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్ రిడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి,పుట్టా వెంకటరమణారెడ్డి అభినందించారు

## తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాకులు జయరాజులు అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద వారు ఈనెల 21న జరగనున్న ఉద్యమకారుల ప్లీనరికి సంబంధించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దాదాపు పుష్కరకాలం కావొస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని కాని తెలంగాణ ఉద్యమంలో కేసులపాలై ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులను ఆదుకోవాలన్నారు. ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్లీనరికి పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో చేగొండి మురళీయాదవ్, ఎర్రయ్యయాదవ్, హరికిషన్, కొత్తపల్లి సైదులు, పోలెపల్లి భిక్షం, ఈశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.



## పేదలపై కేంద్రం కక్షపూరిత చర్యలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం నేరేడుగొమ్ము మండంల కాచ రాజుపల్లి గ్రామంలో ఆదివారం గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వాంకునావత్ బాలు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి రెడ్డి పాల్గొని సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అందులో భాగమే గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంపు అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి మభ్యపెట్టి మూడోసారి అధికారంలోకి వచ్చారని, మతం పేరుతో రాజకీయం చేస్తూ అధికారం చేపడుతున్నారని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. పార్టీకోసం కృషి చేసిన వారికి స్థానిక సంస్థల్లో ఫలితం దక్కుతుందని ప్రతి కార్యకర్త గ్రామాలలో పార్టీని బలోపేతం చేసే విధంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. అనంతరం సిపిఐ గ్రామశాఖ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బొమ్ము అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాండురంగారెడ్డి, గ్రామశాఖకార్యదర్శి ఆంజనేయులు, మంగు, చందు, హరి, హనుమంతు, వెంకటయ్య, పద్మావతి, సురేష్, హతీరాం, పాప, లాలు, శంకర్, బిక్కు పాల్గొన్నారు.

## కోదాడ ఆర్టీసీ బస్సు బోల్తా

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఆర్టీసీ బస్సు బొల్తా పడి 15 మందికి గాయాలైన సంఘటన చింతలపాలెం మండలంలోని నక్కగూడెం గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పల్లెవెలుగు చింతలపాలెం మండలం నక్కగూడెం వెళ్తున్న క్రమంలో బైకు బస్సు అడ్డుగా రావడంతో బైకును తప్పించబోయి బస్సు స్టీరింగ్ రాడ్ విరగడంతో కంట్రోల్ తప్పి బస్సు బొల్తా పడిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలు కాగా 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు స్పందించి 108 వాహనంకు సమాచారం ఇవ్వడంతో గాయపడిన వారిని 108 వాహనంలో హుజూర్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు.



## గడ్డివాము దగ్ధం

**ప్రజాపక్షం/మోతె:** అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలోని రాఘవపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మట్టిపెల్లి గంగరాజు ఉదయం ఎడ్లను మేపి తిరిగి ఇంటికి తీసుకవచ్చి గడ్డివాము వద్ద కట్టేసి ఇంటికెల్లిపోయాడు. కొద్ది సేపటి తరువాత గడ్డివాము నుండి మంటలు రావడంతో చుట్టుపక్కల వారు చూసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు అదుపులోకి రాలేదు. దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు గ్రామానికి వచ్చి మంటలను ఆర్పారు. దీంతో గంగరాజుకు సుమారు రూ. 20వేల నష్టం జరిగినట్లు తెలిపారు. తమను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

## అన్నదానం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన తుమ్మకొమ్మ ఫ్రాన్సిస్ లలితమ్మ పెద్ద కుమార్తె స్వప్న రాహుల్ దంపతులు (సన్నాఫ్ తమ్మడి శ్రీరామ్ అన్నపూర్ణ దంపతులు) పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగులకు అన్నదానం చేశారు. వీరు గత 10 సంవత్సరాలుగా సౌదీ అరేబియాలో ఉంటున్నారు. ఫిబ్రవరి 12న స్వప్న రాహుల దంపతుల చిన్న కుమార్తె వర్ష అనుప్రియ (4)అక్కడ జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందడం జరిగింది. వర్ష జ్ఞాపకార్థంగా క్రీస్తు పునరుద్ధాన పండుగ ఈస్టర్ సందర్భంగా హుజూర్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్ల వారు తెలిపారు. అలాగే పాప గుర్తుగా ఈ అన్నదానం కార్యక్రమం మూడవసారి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మకొమ్మ లలితమ్మ,దాసరి కవిత,తుమ్మకొమ్మ రోజమ్మ,స్వర్ణ,శేఖర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/మునగాల:** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ముకుందాపురంలోని ఇందిర ఆనాథవృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, శ్రీమన్నారాయణ, నాదెళ్ల గోపాలరావు, పూర్ణశంకర్, వసంతకుమార్ పాల్గొన్నారు.



# యశోద కన్వెన్షన్ ప్రారంభం

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యశోద కన్వెన్షన్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే చామల సోమిరెడ్డి తన తల్లి యశోద పేరుతో యశోద కన్వేన్షను ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కన్వేన్షన్‌ను తీర్చిదిద్దడం శుభపరిణామం అని ఇలాంటి సేవా కార్యక్రమాలు మును ముందు కూడా కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు ఉపేందర్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, మాజీ సర్పంచ్ డెన్నిస్‌రెడ్డి, రాజరత్నం, దశరథగుప్త, ప్రకాష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఎపి సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలో ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జీ జర్పుల జగన్‌నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణి చేశారు. పార్టీ సినియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాస్, రాంబాబు, సీతారం, అనిల్, మధు, అశోక్ పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం కొత్తబస్టాండ్ సమీపంలో పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాంమూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నేరేళ్ళ మధు గౌడ్, గుడిపూడి వెంటేశ్వర్ రావు, పెద్దిరెడ్డి కృష్ణ, చంద్రశేఖర్, వెలుగు వెంకన్న, షఫిఉల్లా, నిమ్మల వెంకన్న, గోదాల రంగా రెడ్డి, శ్రీనివాస్, వంశీ, గిరి, ధర్మ నాయక్, కృష్ణ, వేణు పాల్గొన్నారు.



# నాటి జ్ఞాపకాలు.. నేటి పలకరింపులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** జిల్లా కేంద్రంలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999/2000 విద్యాసంవత్సరం పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఆదివారం నెమ్మికల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నేమరవేసుకుంటూ ఒకరినోకరు పలకరించుకోని బాగోగులు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. నాడు విద్యార్థులుగా ఉన్న వారు నేడు ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా మారడంతో ఒకరి బాగోగులను ఒకరు తెలుసుకున్నారు. నాటి గురువులను శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి గురువు కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు కంచుగట్ల ప్రవీణ్, శంకర్, రవి, క్రాంతి, షాహిద్, పున్నయ్య, విశ్వవాణి, కవిత, నిర్మల పాల్గొన్నారు.



**పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

మండలంలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20102011 విద్యా సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఒకరినోకరు ఆత్మీయంగా పలకరించుకోని బాగోగులను తెలుసుకొని ఆనందంగా గడిపారు. నాటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, గురువులు వెంకటేశ్వర్లు, నవరత్నరెడ్డి, అంజలి, చంద్రకళ, పూర్వ విద్యార్థులు గుగులోతు రవి నాయక్, సందీప్, జనార్ధన్, రాంబాబు, శ్రీలత పాల్గొన్నారు.



## అంబేద్కర్ చిత్రపటాలు పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని కలకోవ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురష్కరించుకుని ఆదివారం గ్రామంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చిర్ర గోపిరాజు చేతులతో అంబేద్కర్ చిత్రపటాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామంలో చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని,లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిర్ర శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పాతకొట్ల బాలయ్య, మాతంగి ఏసుబాబు, గద్దల మోహన్, కుదుముల వెంకటేశ్వర్లు, పాతకొట్ల లింగయ్య, తిరపయ్య, సురేష్, విగ్నేష్, వీరయ్య, నాగయ్య పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** దేవాలయానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శబరినగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ శర్మ, కార్యదర్శి ఎల్గూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గొట్టెముక్కుల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, రవి యాదవ్, రాధాకృష్ణ, భాస్కరాచారి, వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** నేర నియంత్రణలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని అనాజీపురం, మాచారం గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిసి కెమెరాలు నిరోధిస్తాయన్నారు. ఒక్క సిసి కెమెరా 100మంది పోలీసులతో సమానమని చెప్పారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లక బొబ్బయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, చెన్నూ రమణారెడ్డి, ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రేమ పేరుతో మోసగించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ నాంపల్లి:** నిడమనూరు మండలం బొక్క ముంతలపాడు గ్రామానికి చెందిన ధర్మారపు మల్లేశ్వరిని కొన్ని సంవత్సరాలుగా కుక్కల జాన్ రెడ్డి అనే వ్యక్తి ప్రేమ పేరుతో మోసగించినవ్యక్తిని కఠినంగా శిక్షించాలని స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ డిమాండ్ చేశారు. మల్లేశ్వరి ఆత్మహత్య చేసుకొని చనిపోయిందనీ ఇలాంటి కుల వివక్షత చూపే సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జాన్ రెడ్డి అనే వ్యక్తికి ఉరిశిక్ష వేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటన ఇచ్చిన వారిలో సైదులు, కొండ్రపల్లి అరుణ్ కుమార్, పల్లేటి ఆంజనేయులు పల్లేటి అరుణ్ పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మరణంపై విజయమే ఈస్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఏసుక్రిస్తూ మరణంపై విజయమే ఈస్టర్ అని బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక 4వ వార్డులోని బేతెస్థ మినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణంపై ఏసు గెలిచిన విజయోత్సవంగా ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారని చెప్పారు. ప్రపంచంలో ఖాళీగా ఉన్న సమాధి ఒక్క ఏసుక్రీస్తుదే అన్నారు. అనంతరం చర్చిలో ఏసుప్రభు శిష్యుల పాదాలు కడిగి పాద శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యేసుపాదం, బాబు, కిరణ్, భాస్కర్, జానయ్య, సురేష్, పేతురు, అంజి పాల్గొన్నారు.

## శిరంశెట్టి శ్రీధర్ బాబుకు మాతృ వియోగం

**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చండూరు మున్సిపాలిటీకి చెందిన శిరంశెట్టి శ్రీధర్ బాబు మాతృమూర్తి బాలమ్మ శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత మాజీ ఎంఎల్‌సి కర్నె ప్రభాకర్ ఆదివారం చండూరులోని బాలమ్మ మృతదేహన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న , తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్‌రెడ్డి, సింగాపురం మల్లారెడ్డి, బోడ సుమన్, గజ్జల కృష్ణారెడ్డి, బొమ్మరబోయిన రాజు , ఆర్ వెంకటేశ్వర్లు, సంగు జానయ్య పాల్గొన్నారు.



## ఆపదలో వృద్ధుడిని ఆదుకున్న సునీల్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ స్టేజ్ దగ్గర ఆదివారం నాంపల్లి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య అనే వృద్ధుడి మోటార్ సైకిల్ అదుపు తప్పి ట్రాఫిక్ బారికేడ్‌ని ఢీ కొనడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఆ సమయంలో అటుగా వస్తున్న డిడి ఎంయూ, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఆపద మిత్ర వాలంటీర్ రమావత్ సునీల్ కుమార్ గాయపడిన ఎల్లయ్య కు ప్రథమ చికిత్స చేసి అనంతరం 108 వాహనానికి ఫోన్ చేసి రప్పించి, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పూర్తి వైద్యం చేయించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ కర్తవ్యం అని తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్రం



**ప్రజాపక్షం/చండూరు:** మండలంలోని కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డి సహకారంతో సురక్షితమైన చల్లని త్రాగునీరుతో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం బొబ్బల మురళిమనోహర్ రెడ్డితో కలిసి చండూరు పిఏసిఎస్ డైరెక్టర్ డోలే నర్సాజీ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం ఎండలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు దహార్తికి ఇబ్బందులు పడకుండా చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చలివేంద్రంను రైతులు ,కూలీలలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఇరిగి శివ, రైతులు ముక్కాముల సైదులు , సిలువేరు శంకరయ్య, ఉప్పునూతులు చంద్రయ్య , ఇరిగి సత్తయ్య , గునగంటి లింగయ్య, గిరి శివ , కొత్తపల్లి కృష్ణయ్య, కొత్తపల్లి రవి, కొమ్ము నర్సింహ్మా, ఓర్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో ఘనంగా బొడ్రాయి వేడుకలు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణ పరిధిలోని 15 వ వార్డ్ చర్లపల్లిలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి, హనుమాన్ దేవాలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవం సందర్భంగా చర్లపల్లి ప్రజలు దేవతామూర్తులకు బోనాలతో ఉత్సవాలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దేవాలయాలని సందర్శించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ గుడి చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు వారణాసి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చర్లపల్లి లో గల వివిధ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం పేదలకు వరం

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పేదలకు వరమని మండల పార్టీ ఉపాధ్యక్షులు కాలే సామ్యేలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగణుపుల రమేష్‌కు తన రేషన్ కార్డు ద్వారా వచ్చిన 24కిలోల బియ్యంతో గ్రామ ప్రజలకు సంహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో రేషన్‌కార్డు ద్వారా దొడ్డు బియ్యం వచ్చేవని అవి తినలేక పేద ప్రజలు అమ్ముకున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పేదలకు సన్నబియ్యంను ఇప్పుడు ఇష్టంగా తింటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బేతం రామిరెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, ఉప్పుల యుగందర్‌రెడ్డి, ఏనుగుల నాగేశ్వరరావు, సారెడ్డి అంజిరెడ్డి, సురగాని లింగయ్య, రామచంద్రు, దస్తగిరి, పాషా, షేక్ యూసఫ్‌పాషా పాల్గొన్నారు.





## హైదరాబాదుకు గుర్తింపు తీసుకొచ్చింది చంద్రబాబే

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హైదరాబాద్‌కు ప్రపంచంలో గుర్తింపు తీసుకొచ్చింది ఏపి సిఎం నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి నల్లగొండ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్‌వి యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి సుమారు 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దేశంలో నే విజనరీ లీడర్ అని బడుగు బలహీనవర్గాల నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, సిద్ధిక్, రఫీక్, మహేశ్వరం గోపాల్, కొండేటి దయాకర్, కంచనపల్లి క్రాంతికుమార్, గంగాధర్ స్వరాజ్, ఆరెళ్ల కొండల్, దాడి మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఇసుకబాయి గూడెం గ్రామంలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఆదివారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతదేశ అభ్యుదయ వాది బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం మా గ్రామంలో నిర్మించేందుకు కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్టు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు నిమ్మల నవీన్ రెడ్డి,పాలుట్ల బాబయ్య, జరిపోతుల రాములు గౌడ్, మేడిమాలాకి, వల్లపుదాస్ చంద్రశేఖర్, సుందర్, ప్రభాకర్ పోతురాజు శ్రీనివాస్, మధు, సిద్దు, రవి,శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి పోతురాజు రాజేష్ అఖిల్ యాదయ్య చిన్న పోతురాజు చిన్న ప్రభాకర్ సురేష్ రాము జోహెల్ అశోక్ మోష నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99/2000 సంవత్సరంలో 10వ తరగతి పాఠశాలలో చదివి ఇతర ప్రాంతాల స్థిరపడిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్ ఆంజనేయులు, శిరీష, భారతమ్మ, ఆనాటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పూర్వపు విద్యార్థులు పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల కాసుల రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ మేమంతా ఒక స్థాయిలో నిలబడ్డామని గురువులకు చేసే సేవ ఎల్లప్పుడు మరువలేనిదని గుర్తు చేశారు. అదేవిధంగా పాఠశాలలో చదువుకున్నప్పుడు గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు శ్రీలత, రజిత, శ్రీనివాస్ రెడ్డి, సామల వేణు, కులను శ్రీనివాస్ రెడ్డి, ఎండి మిస్బా, ధర్మేష్, శంకర్ పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజపక్షం/ నాంపల్లి:** మండలం వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీ ఢీకొని మరణించారు. విషయం తెలుసుకున్న మండల మాజీ ఎంపీపీ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరమర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డపల్లి మాజీ సర్పంచ్ వట్టికోటి సుధాకర్,మునుగోడు జాగృతి నాయకులు వట్టికోటి నర్సింహా, సత్తయ్య, పాండు, వెంకటయ్య, గొల్లకొండ యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు మాజి సర్పంచ్ బుషిపాక లీల ప్రియ నాగేష్, గ్రామ శాక అధ్యక్షులు జెట్టబోయిన శ్రీశైలం,వట్టికోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన జూవాజి సత్తయ్య భార్యా హంసమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో వారి కుటుంబాన్నికి అదే గ్రామానికి చెందిన గయపాక భాస్కర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చనిపోయిన వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు బూరుగుపల్లి సద్గుణ, యాకరి స్వామి, టంగుటూరు గణేష్, చింతల సురేందర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగిరి, సీతావాణి గూడెం మద్దివానిగూడెం ముక్తాపూర్, గౌడ్ కొండ, ఇంద్రియాల, శివారెడ్డి గూడెం గ్రామాలలో పిఎసిఎస్ సెంటర్లలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాగా వంక మామిడి ధర్మారెడ్డి గ్రామాలలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యచే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పోచంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎంపిఎల్ 2025 క్రికెట్ లీగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్, చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్‌ను ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎండి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామలా భాను చందర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మరియు శారీరకంగా మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22



టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు. గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి, కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్, షీలా మహేష్, బీమార్జున్, బాల్ద మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల పాల్గొన్నారు.

# ప్లీనరీని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు సికింద్రాబాద్లోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఉద్యమకారులను కోరారు. ఆదివారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పింఛన్‌ను అమలు చేసి ఉద్యమకారుల కుటుంబాలను, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని షిలోహు ప్రార్ధన మందిరం, హోరేబు పెంతో కొస్తూ ప్రార్ధన మందిరాలలో ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలను నిర్వహించారు. షిలోహు ప్రార్ధన మందిరం పాస్టర్ దేవకుమార్, హోరేబు పెంతో కొస్తూ ప్రార్ధన మందిరం పాస్టర్ సునీల్ కుమార్‌లు చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన రోజు ఈస్టర్ అని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమనులందరూ చర్చీలలో పవిత్రంగా ప్రార్ధనలు చేశారు.

**ప్రజాపక్షం/నందికొండ:** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ చర్చ్ లో శనివారం అర్ధరాత్రి నుండి ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి పారిష్ ప్రీస్ట్ సగిలి జయరాజ్ ఆధ్వర్యంలో అతిథులుగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్లు రాజా, అంతోని యార్, జేమ్స్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అవుసులు బాసిన యేసు క్రీస్తు మూడవ రోజు పునరుత్థానం చేసిన మహోన్నత రోజునే ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ లు లలిత, , క్లారా, మత్తినా, సంఘ పెద్దలు అంతయ్య, ఫ్రాన్సిస్, డి ఎస్ రాజు, రమేష్, అంతోని,మల్లికార్జున పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రేమతత్వం బోధించిన మహనీయుడు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రపంచ దేశాలకు ప్రేమతత్వాన్ని ఏసుక్రీస్తు బోధించారని విశ్వాస పరిచర్య ప్రార్ధన మందిరం చైర్మన్, పాస్టర్, సామాజికవేత్త ధీరావత్ హన్యా నాయక్ అన్నారు. ఈస్టర్‌ను పురస్కరించుకోని ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ



ఏసు త్యాగం మహోన్నతమైందన్నారు. పాస్టర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. 72గంటల ఉపవాస దీక్ష ముగింపు సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. రమాబాయి, పాస్టర్లు పాల్గొన్నారు.



## వరంగల్ సభకు తరలిరావాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. అదే రోజున గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో జెండాలు ఎగురవేయాలన్నారు. ఉదయం ఐదు గంటలకు బస్సులు బయలుదేరి సభ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, రామిరెడ్డి, తొగరు సీతరాములు, ఎల్పి రామయ్య, ఉడుం కృష్ణ, ఎల్. నాగబాబు, వేనేపల్లి రమేష్‌బాబు, అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిలా గుండాల మండలం సీతారంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004/2005 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను ఏర్పాటు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకాలను నేమరువేసుకొని, ఆనందంగా గడిపారు. అనంతరం వారి గురువులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆరవింద్‌రాముడు, సైద, సీనయ్య, మధుసుధన్, పూర్వ విద్యార్థులు రమేష్, ఆజాద్, చంద్రశేఖర్, ఆనంద్, సోమన్న, రాజశేఖర్‌రెడ్డి, రమేష్, నర్మద, అన్నపూర్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం నేడు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఈ అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబందాల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్‌తో కలిసి హాజరు కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటల మండలంలో నిర్వహించే భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకోని ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవానికి కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చంద్రబాబు మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నసీరొద్దిన్‌బాబా, ఏచూరి అనంతరాములు, నూకపంగు కాశయ్య, మచ్చ సైదులు, చవల వెంకటేశ్వర్లు, నాగేందర్, ప్రభాకర్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## చిరుమర్తి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలం పరిధిలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గంలో కార్యకర్తలతో కలిసి కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ జడ్‌పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి హాజరై శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి మనోజ్, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ చెర్వుగట్టు దేవస్థాన చైర్మన్ మేకల రాజిరెడ్డి, కొండూరు శంకర్, రైతు సంఘం అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు దుబ్బాక శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, మాజీ సర్పంచ్‌లు ,కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు. చిరుమర్తి లింగయ్య పుట్టినరోజును పునస్కరించుకుని పట్టణంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం లోని గ్రామంలో ఎంఎస్ గార్డెన్స్‌లో వలిగొండ మండలం యువజన కాంగ్రెస్ నాయకుడు చిన్న పాక నరేందర్ అండ్ చైతన్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మం డల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం లక్ష్మీ నారాయణ, చందా రాఘవులు, పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు వీసం సత్యనారాయణ, మండల నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్ శ్రావణ్, దేగల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం పురస్కరిం చుకుని ఎర్రుపాలెంలోని పార్టీకార్యాలయంలో టిడిపి పార్టీ కన్వీనర్




దోమందుల సామేలు ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో కూడా వారి సేవలు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గురిజాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, జవ్వాజి భాస్కర్‌రావు, వాసిరెడ్డి శికుమారి, వెంకటేశ్వరరావు, రాజా వెంకటేశ్వర్లు ఎస్కే లాల్‌మస్తాన్, శీలం నాగిరెడ్డి, కొర్లపాటి శ్రీనివాసరావు వరికూటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మణుగూరు:** మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టిడిపి నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మనందరికీ ఆదర్శ నాయకుడు ఎన్‌టిఆర్ అయితే.. ఆయన ఆశయాలను, రాజకీయ పార్టీని, పాలనను భావితరాలకు అందజేస్తున్న నాయకులు చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మండల నాయకులు మల్లిడి లోకేష్, యార్లగడ్డ రాజా, ముసునూరి చందర్ రావు, ఉప్పులపాటి రాంబాబు, కేశవులు, హరి, పూర్ణ, బోల్ల ఆంజనేయులు, మద్దెల భద్రయ్య, తాతా ప్రసాద్, సత్యనారాయణ, పాపా నాగేశ్వరరావు, గురువారెడ్డి, తెలుగు యువత నాయకులు బచ్చల సుమేష్, పోశాం రాము, తాతా సాయి భారత్, మల్లయ్య, మహిళా నేతలు కమురున్నీషా బేగం, మడి శాంత, రమ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోడేపూడి వైద్యశిబిరం విజయవంతం

**వేసవి కాలంలో బిపి, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి**
**వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు**



**ప్రజాపక్షం/వైరా:** సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్యశిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను రూ.100లకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్యశిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పనిచేయడం వలన బోడేపూడి వైద్యశిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతుందని బిపి, షుగర్, గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాద రావు, హరి వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై నిఘా..!

**- సరిహద్దుల్లో నిఘా నేత్రాలు**
**- సంయుక్త చెక్ పోస్టులు**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో అక్రమాలు చోటు చేసుకోకుండా పౌరసరఫరాల శాఖ నిఘా పెంచనుంది. ఇందు కోసం రాష్ట్ర సరిహద్దుల్లో సంయుక్త చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు, పోలీసులు దాడుల్లో పాల్గొంటారు. ఇందు కోసం సరిహద్దుల్లో సిసి కెమోరాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిస్సా నుండి ధాన్యం పెద్ద ఎత్తున అక్రమంగా తరలివచ్చే అవకాశం ఉండటంతో పెద్ద ఎత్తున నిఘా పెంచుతున్నారు. అక్రమార్కులకు కళ్లెం వేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బోనస్ రూ.500 తెలంగాణ ప్రజలకే చెందానే ప్రభుత్వల లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయి నుండే చర్యలు తీసుకుంటున్నారు. అతి కొద్దిరోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో యాసంగి (రబీ) ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయి. ఇది మొదలైన ఐదు రోజుల తర్వాత లారీల్లో తెలంగాణకు ధాన్యాన్ని తరలించేందుకు లారీలు క్యూలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతీ చెక్‌పోస్టుకు ఐదుగురు సిబ్బందిని నియమించనున్నారు. సరిహద్దున ఉన్న ఏపి, ఛత్తీస్‌గఢ్‌లో కొందరు బ్రోకర్లు పెద్దెత్తున సన్నబియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వలు చేసినట్లు ఫిర్యాదులు అందటంతో అధికారులు అప్రమత్తం మవుతున్నారు. వాటిని ఇటు తరలించి క్వింటాకు రూ.500 బోనస్ కాజేద్దామని దురుద్దేశ్యాన్ని నిలువరించేందుకు సంయుక్త దాడులు చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. అక్కడి వ్యాపారులకు ఇక్కడ సహకరించే వారిని గుర్తించి వారిపై కూడా కేసులు పెట్టేందుకు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఇతర జిలాల్లో రాష్ట్ర సరిహద్దుల్లో లారీలను కూడా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

**మచ్చిక చేసుకుని, బోనస్ కాజేసి...**

తెలంగాణ రాష్ట్రంలో సన్నాలు క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఉండటంతో పొరుగు రాష్ట్రాల వారు ఇక్కడి వారిని మచ్చిక చేసుకుని ధాన్యాన్ని తీసుకొచ్చి దోచుకుందామని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం కొనుగోలు కేంద్రాల వారితో దోస్తీ, రైతులతో ఒప్పందాలు చేసుకుని ఈ దందాకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పొరుగు రాష్ట్రాల నుండి సుమారు 1000 క్వింటాళ్ల ధాన్యం అక్రమంగా తరలివచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో 144 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుదు రంగం కాగా సుమారు 67వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలనే అంచనాలతో అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. సన్నాలకు రూ.2320 తో పాటు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్, బి గ్రేడ్ రకానికి రూ.2300 రేటు ఖరారు చేశారు.

**దృష్టి సారిస్తే ...**

పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యాన్ని నిలవరించేందుకు అధికారులు దృష్టి సారిస్తే సరిపోతుంది. వరి సాగు చేయని భూముల వివరాలు అధికారుల వద్ద ఉంటే ఇది సాధ్యమే. కానీ అధికారులే దళారులతో కుమ్మక్కై ఇతర పంటలు వేసిన భూముల్లో వరి సాగైనట్లు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో రైతు అమ్మకాలు సాగించాలంటే తప్పని సరిగా పట్టాదారు పాస్ పుస్తకం అవసరం ఉంటుంది. దీని ఆధారంగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొంటారు. అక్రమాలు నివారించాలంటే అధికారులు నీతిగా ఉండి ఏఏ పంటలు సాగు చేశారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారో మండలాల వారీగా లెక్కలు చేతిలో ఉంటే అక్రమార్కుల ఆటలు ఇట్టే కట్టిపడేయవచ్చని పలువురు అంటున్నారు.

# ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**
**- ముత్తగూడెంలో అట్టహాసంగా బికేఎంయు శాఖ మహాసభ**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** రైతులకు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నీంటిని ప్రభుత్వం అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంమున్సిపాలిటీపిరిధిలోని ముత్తగూడెంలో తెలంగాణ వ్యవసాకార్మిక సంఘం(బికేఎంయు అనుబంధం) శాఖ మహాసభను చెరుకుపల్లి రామస్వామి అధ్యక్షతలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు...ఇప్పటి వరకు ఏర్పాటైన చట్టాలన్ని కార్మికుల పోరాటాల ద్వారానే వచ్చాయన్నారు. పాలకులు వ్యవహరిస్తున్న పోకడలపై మరల అటువంటి పోరాటాలకు సిద్ధమై హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6వేలు ఇవ్వాలన్నారు. అలాగే వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చి జీవించే హక్కును కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా మంగయ్య, ప్రధానకార్యదర్శిగా సంగయ్య, సహాయకార్యదర్శిగా రాములు, ఉపాధ్యక్షులుగా రామస్వామి, సభ్యులుగా సత్యనారాయణ, నరసమ్మ, కలమ్మ, శ్రీను, బిక్షం, మల్లమ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బికేఎంయు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగీళ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకం

**-సంఘటిత ఉద్యమాల ద్వారానే**
**బిజెపి కుట్రలను తిప్పికొట్టాలి**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకమని దేశంలో మరో విభజనకు బిజెపి కుట్ర పన్నుతుందని వక్ఫ్ సవరణ చట్టం పేరుతో ముస్లింలను టార్గెట్ చేసిన బిజెపి ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయనుందని సంఘటిత ఉద్యమాల ద్వారానే దీనిని తొప్పికొట్టాల్సిన అవసరం ఉందని పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో మహ్మద్ అసద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేండ్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ముస్లిం మైనార్టీల లక్ష్యంగా తీసుకు వచ్చిన సిఏఏ,ఎన్ఆర్‌సిలకు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని గుర్తుచేస్తూ మత స్వేచ్ఛను హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టంతో మరోసారి బిజెపి ప్రభుత్వం మత కలహాలను రెచ్చగొట్టాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీస్తూ వారి మత స్వేచ్ఛ హక్కులను కాలరాసే ఈ వక్ఫ్ చట్టం ప్రమాదకర చట్టమని ఆయన తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, మేధావి వర్గాలు సంఘటితంగా వ్యతిరేకిస్తూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జామాతె ఇస్లామి హింద్ నాయకులు మహ్మద్ సాధిక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మహ్మద్ సలాం, ప్రజాపంథా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం. సుబ్బారావు, తెలంగాణ ఉద్యమ కారులు డాక్టర్ కెవి కృష్ణారావు, సామాజిక ఉద్యమ కారులు గోపీనాథ్, చోటేబాబా తదితరులు పాల్గొన్నారు.

# డిస్పెన్సరీనీ ఏరియా హాస్పిటల్‌గా ఆధునీకరించాలి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని ఏరియా ఆసుపత్రిగా ఆధునీకరించాలని బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ కోరారు. ఆదివారం ఐ.ఎన్.టి.యు.సి నాయకులు సింగరేణి డిస్పెన్సరీని సందర్శించారు. అనంతరం ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేసిందని, డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ముఖ్యంగా డిస్పెన్సరీలోసంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్, డిస్పెన్సరీ స్టాప్ బైక్ షెడ్, మ్యాన్ పవర్, స్టాఫ్ నర్స్, స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి), కోటేశ్వరరావు (ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ, జె.వి.ఆర్ ఓసి) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్, రషీద్, అశోక్, సతీష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యల పరిష్కారం




**ప్రజాపక్షం/ఇల్లెందు:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న కొత్త చట్టం భూభారతితో రైతుల భూసమస్యలు పరిష్కారం చూపుతోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మండలంలోని బొజ్జాయిగూడెం పంచాయితీలోని ఎస్ ఎస్ గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడారు. భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇటువంటివి తలెత్తకూడదనే ప్రభుత్వం కొత్తచట్టం తెచ్చిందని అన్నారు. భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ చట్టం రైతులకు మాత్రమే కాదని, అధికారులకు కూడా ధైర్యం ఇచ్చిందని, సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించడానికే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు, డీఎల్‌పిఓ రమణ, తహసీల్దార్ తోట రవికుమార్, ఎంపీడీఓ దన్‌సింగ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల, పట్టణ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా పిల్లలకు అండగా నిలుద్దాం



**ప్రజాపక్షం/వైరా:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా తలసేమియా పిల్లల కోసం రక్తదానం చేసిన వైరా మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందినఅయ్యప్పచౌదరి, ఇప్పటికి 16 సార్లు అయ్యప్ప వరుసగా రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్నవారికి ఎంతో అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# కల్లూరులో వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని మినీ స్టేడియం ఆవరణలో కల్లూరు మండలం నందు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల క్రీడలు శిక్షణకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పిఈటి వీరరాఘవయ్య ఆదివారం తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇష్టం ఉన్న క్రీడలను నేర్చుకునేందుకు శిక్షణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. షటిల్, బాల్ బ్యాడ్మింటన్, ఇండోర్ వాలీబాల్, అవుట్డోర్ కబడ్డీ, ఇండోర్, ఔట్డోర్ పలు రకాల క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని వివరించారు. ఈ క్రీడ శిక్షణ 21వ తేదీ సోమవారం నుండి నెల రోజుల పాటు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మధిరలో నేడు మెగా జాబ్‌మేళా

**ప్రజాపక్షం/ మధిర :** మధిర నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80కంపెనీలతో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సారథ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా సోమవారం జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు నిర్వహించే ఈ జాబ్ మేళాకు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నుండి 80 ప్రైవేట్ కంపెనీలు రానున్నాయి. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు వారి విద్యా అర్హతను బట్టి కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందచేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సారథ్యంలో జరిగే ఈ మెగా జాబ్ మేళాకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గత వారంరోజుల నుంచి మెగా జాబ్ మేళాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు వాల్ పోస్టర్లు అంటించి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేశారు. అభ్యర్థుల పేరు నమోదు కోసం ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేశారు. మధిరలో నేడు జరిగే జాబ్ మేళాకు నియోజకవర్గం నుండి వేలసంఖ్యలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కల్లూరులో ఈస్టర్ డే వేడుకలు



**ప్రజాపక్షం/కల్లూరు:** మండల పరిధిలో కల్లూరు పెద్ద కోరుకొండి విచారణల పరిధిలో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారు వరకు ఏసు పునరుత్థాన మహోత్సవ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. శిలువపై మరణించిన ఏసు ప్రభు మూడో రోజున సమాజం నుంచి లేచి భక్తులకు ప్రత్యక్షమైనట్లు మత బోధకులు జోజిబాబు, సురేష్ ఆయా చర్చిలలో బోధించారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు ఆలపించారు. ప్రభు మూడో రోజున లేచిన సమాధుల వద్ద కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరులు ఒకరినొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులతో పాటు వెంకటాపురం, చెన్నూరు, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, ఎర్రబోయినపల్లి తదితర 10 గ్రామాల క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కవితకు అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లింగాలలో దేవరపల్లి పట్టాభిరామ్ గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు మండల పరిధిలోని బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని కార్యకర్తలకు ధైర్యం తెలిపారు. నిరుత్సాహ పడవద్దని కొద్ది రోజుల్లోనే మన పరిపాలన రాబోతుందని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యకర్తలు, నాయకులు, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రఘు, జెడ్పిటిసి అజయ్ కుమార్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి సహచర మిత్రుల అండ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మరణించిన మిత్రుని కుటుంబానికి సహచర మిత్రులు అండగా నిలిచి స్నేహ ధర్మం పాటించారు. చిన్న నాటి మిత్రుడు అకాల మరణంతో సహచర మిత్రులు దిగ్భ్రాంతి చెంది విచారం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. వియం బంజరు జడ్పీఎస్ స్కూల్లో 1996 97 పదవ తరగతి చదువుకున్న పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన గొల్లమందల వెంకటేశ్వరరావు కిడ్నీ సంబంధింత వ్యాధితో కన్నుమూశాడు. సహచర పోటీ మిత్రులు గొల్లమందల వెంకటేశ్వరరావు కుటుంబానికి కుమారుడు పవన్ కళ్యాణ్, కుమార్తె స్వాతి లకు అండగా ఉంటామని భరోసాని కల్పించారు. తమ వంతు సాయంగా మిత్రులు ఈశ్వర్, కోటా శ్రీనివాసరావు, షేక్ బాజీ, వెంకటాచారి, మందా వెంకటేష్, గొల్లమందల వెంకటేశ్వరరావు ఇతర గ్రూపు మిత్రుల ద్వారా సేకరించిన రూ. 36,700/లు, 50 కేజీల బియ్యాన్ని ఆదివారం అందజేశారు.